

# రెటినా సిర మూసుకుపోవడం


## రెటీనా సిర మూసుకున్నప్పుడు కనిపించే లక్షణాలు, నివారణ మరియు చికిత్స






# రెటీనల్ వీన్ అక్లూజన్ (ఆర్.వి.ఓ.) అంటే ఏమిటి?

రెటీనా సిర మూసుకుపోవడాన్ని కొన్నిసార్లు "కంటి స్ట్రోక్"గా సూచిస్తారు. ఇది మీ రెటీనా నుండి మీ గుండెకు మరలా రక్తాన్ని తిరిగి ఇచ్చే సిరలలో ఒకటి అడ్డుపడటం. మీ రెటీనా సిరల్లో రక్తం గడ్డకట్టడం లేదా ద్రవం ఏర్పడటం వలన ఏర్పడే అడ్డంకులు కాంతిని చొప్పింపజేసే చేసే మీ రెటీనా సామర్థ్యాన్ని మరియు మీ దృష్టి సామర్థ్యాన్ని దెబ్బతీస్తాయి. దృష్టి దోష తీవ్రత ఏ సిర నిరోధించబడిందనే దానిపై ఆధారపడి ఉంటుంది.





## RVO రకాలు


రెటీనా సిర మూసుకుపోవడంలో రెండు రకాలు ఉన్నాయి: రెటీనా కేంద్ర సిర మూసిపేత (CRVO) అనేది రెటీనా కేంద్ర సిర యొక్క ప్రతిష్టంభన మరియు బ్రాంచ్ రెటీనా సిర మూసిపేత (BRVO) అనేది చిన్న బ్రాంచ్ సిరలలో ఒకదానిలో అవరోధం. రెటీనా సిర మూసుకుపోయినప్పుడు, రెటీనా నుండి రక్తాన్ని తొలగించడం సాధ్యం కాదు. ఇది రక్తస్రావం మరియు మూసుకుపోయిన రక్త నాళాల నుండి ద్రవాల స్రావానికి దారితీస్తుంది.


## సంకేతాలు మరియు లక్షణాలు

రెటీనా సిర మూసుకుపోవడం యొక్క ప్రాధమిక లక్షణం అస్పష్టత, దృష్టి వక్రీకరించడం లేదా దృష్టిని కోల్పోవడం, ఇది సాధారణంగా ప్రారంభంలో ఆకస్మికంగా మరియు సాధారణంగా ఒక కంటిలో మాత్రమే ఉంటుంది.

## RVO కలగడానికి గల కారణాలు ఏమిటి?



ఎథెరోస్క్లేరోసిస్


పొగ త్రాగటం




గ్లాకోమా


అధిక రక్త పోటు


మాక్యులర్ ఎడెమా


మధుమేహ


అధిక కొలెస్ట్రాల్


రక్త కుదుప రుగ్మతలు

# RVO రోగ నిర్ధారణను ఎలా చేస్తారు?

RVO దృష్టి మరియు ఒత్తిడి తనిఖీలు మరియు మీ కంటి ఉపరితలాలు మరియు నాళాలను పరిశీలించడంతో సహా సమగ్ర కంటి పరీక్షతో నిర్ధారణ చేయబడుతుంది. RVO నిర్ధారణకు గల ఇతర పరీక్షలలో:


## ఆప్తాల్మోస్కోపీ

ఆప్తాల్మోస్కోపీ రెటీనా నిర్మాణాన్ని వివరంగా పెద్దగా చూపుతుంది.



## ఆప్టికల్ కోహెరెన్స్ టోమోగ్రఫీ (OCT)


ఇది అధిక నిర్ధారణ చిత్రాలతో రెటీనా యొక్క స్పష్టమైన చిత్రాన్ని అందించే డయాగ్నస్టిక్ టెక్నిక్.



## ఫండస్ ఫ్లోరోసెసిన్ యాంజియోగ్రఫీ (FFA)

ఇది రెటీనా రక్తనాళాల పరిస్థితి గురించి మరింత సమాచారం ఇవ్వడానికి నిర్వహించబడే ఒక సాధారణ ప్రక్రియ.

మీ రెటీనా సిరలకు ప్రయాణించేలా మీ బాహువులోకి ఒక డై చొప్పించబడుతుంది, తద్వారా వాటి అవరోధాలను ఫోటో తీయవచ్చు.



# .ఓకి చికిత్స చేయుటం ఎలా?


## యాంటీ-విఇజిఎఫ్ ఇంజక్షన్ చికిత్స




.ఓలో, రక్తం మరియు ద్రవం మాక్యులాలోకి రావడం వల్ల వాపు వస్తుంది, ఈ పరిస్థితిని మాక్యులర్ ఎడెమా అని పిలుస్తారు, ఇది చూపు మసకబారేలా మరియు/లేదా దృష్టిని కోల్పోయేలా చేస్తుంది. యాంటీ-వాస్కులర్ ఎండోథెలియల్ గ్రోత్ ఫ్యాక్టర్ (యాంటీ-వీఈజీఎఫ్) ఇంజెక్షన్ రక్తనాళాల నుంచి స్రావాన్ని ఆపుతుంది మరియు మాక్యులర్ ఎడెమాను తగ్గిస్తుంది, తద్వారా దృష్టి కోల్పోయే ప్రమాదాన్ని కూడా తగ్గిస్తుంది. ఔషధం యొక్క ప్రభావం ఒక నెల లేదా అంతకంటే ఎక్కువ కాలం ఉంటుంది, అందువల్ల మీరు స్వీకరించే ఇంజెక్షన్ సంఖ్య మీ పరిస్థితిపై మరియు మీ వైద్యుని సలహాపై ఆధారపడి ఉంటుంది.

యాంటీ-VEGF ఇంజెక్షన్‌తో చికిత్స ముఖ్యమైన దృశ్య లక్షణాలను (రంగు, ప్రకాశం & తీక్షణత) మరియు జీవన నాణ్యతను ప్రభావితం చేసే చదవడం, టెలివిజన్ చూడటం, కారు నడపడం మొదలైనటు వంటి అనేక కార్యకలాపాలను మెరుగుపరచవచ్చు.









## కార్టికోస్టెరాయిడ్ చికిత్స

స్టెరాయిడ్లు నాళాల గోడను స్థిరీకరించగలవు మరియు వాస్కులర్ పారగమ్యతను తగ్గిస్తాయి. ఇది ఇంట్రావిట్రియల్ ఇంజెక్షన్‌గా లేదా నిరంతర-విడుదల ఇంప్లాంట్ ద్వారా ఇవ్వబడుతుంది.


## లేజర్ ఫోటోకోయాగ్యులేషన్

CRVO రోగులలో మాక్యులర్ ఎడెమా చికిత్సకు గ్రిడ్ లేజర్ ఫోటోకోయాగ్యులేషన్ ప్రభావవంతంగా లేదు. చికిత్స లేని రోగులతో పోల్చినప్పుడు ఇది దృష్టికి ప్రయోజనం కలిగించదు మరియు అందువల్ల CRVO రోగులకు సిఫార్సు చేయబడదు.





## సాధారణ సంరక్షణ

ఈ వ్యాధి సిరలలో సంభవిస్తుంది కాబట్టి, మీరు మీ రక్తనాళాలను రక్షించడం మరియు ఆరోగ్యకరమైన నాళ సంబంధిత కణజాలాన్ని నిర్వహించడం ద్వారా మీ ప్రమాదాన్ని తగ్గించవచ్చు. ఆరోగ్యకరమైన జీవనశైలి మరియు ఆహార మార్పులలో చేరి ఉన్నవి:




పొగ త్రాగటాన్ని నిరోధించండి




మీ రక్తంలో చక్కెర మరియు కొలెస్ట్రాల్ స్థాయిలు సరిగా ఉండేలా చూసుకోండి.



క్రమం తప్పకుండా వ్యాయామం చేయండి



కనీసం సంవత్సరానికి ఒకసారి కంటి పరీక్షలు చేయించుకోండి



ముదురు ఆకు పచ్చ రంగు గల కూరగాయలు ఎక్కువగా తినండి

క్రమం తప్పకుండా కంటి పరీక్షలు చేయించుకోవడం వల్ల మీ డాక్టరు ఏవైనా కంటి వ్యాధులను ముందుగానే గుర్తించి, నిర్ధారించడంలో సహాయకంగా ఉంటుంది.






**Disclaimer:** This material is for information purpose only. It does not replace the advice or counsel of a doctor or healthcare professional. We make every effort to provide accurate and timely information but make no guarantees in this regard. You should consult comply with only on the advice of your ophthalmologist or healthcare professional.

RAZUMAB™
Ranibizumab 0.5 mg Injection

INTAS

Scan the QR Code to know more about Razumab

ENGLISH 2160450

**INTAS PHARMACEUTICALS LIMITED**
Near Sola Bridge, S.G. Highway, Thaltej,
Ahmedabad – 380054, Gujarat, INDIA.
Website : www.intaspharma.com